సాక్షి విశాఖపట్నం

గురువారం । 19 । అక్టోబర్ । 2023



న్యూస్‌రీల్

విపత్తుల నివారణపై ప్రత్యేక దృష్టి

మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



మాట్లాడుతున్న మేయర్

డాబాగార్డెన్స్: మహా నగరంలో వాతావరణం మార్పు, విపత్తుల నివారణపై జీవీఎంసీ ప్రత్యేక దృష్టి సారించిందని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తెలిపారు. జీవీఎంసీ, సస్టైనబుల్ రెసిలెన్స్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఓ హోటల్‌లో వాతావరణంలో మార్పు, విపత్తుల నివారణపై బుధవారం నిర్వహించిన టీ-క్యాయప్ సదస్సులో ఆమె మాట్లాడారు. విపత్తుల నియంత్రణ, వాతావరణ సమతుల్యతకు జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తూనే ఉందన్నారు. ఒకప్పుడు విశాఖపట్నం చిన్న గ్రామంగా ఉండేదని, నేడు దేశంలోని 100 స్మార్ట్ సిటీల్లో ఒకటిగా అభివృద్ధి చెందిందన్నారు. 35 శాతం పచ్చదనంతో విశాఖ నిండి ఉందని, దీనిని మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలు, రిజర్వాయర్లపై సోలార్ వ్యవస్థ ఏర్పాటు, విద్యుత్ వాహనాల వినియోగం, పచ్చదనం పెంపుపై దృష్టి సారిస్తే.. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులను అధిగమించవచ్చన్నారు.

కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్స్‌కు రూ.3లక్షల ఆర్థిక సాయం



స్టాఫ్‌నర్స్ సూర్యకళకు చెక్కు అందజేస్తున్న డీఆర్వో మోహన్‌కుమార్

మహారాణిపేట: విక్టోరియా ఆస్పత్రిలో పని చేస్తూ.. అనుకోని ప్రమాదంలో ఎడమ కన్ను కోల్పోయిన స్టాఫ్ నర్స్(కాంట్రాక్ట్) కోమటి సూర్యకళకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సూర్యకళకు జరిగిన నష్టాన్ని తెలుసుకున్న కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున.. ఆమెతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆమెకు తక్షణ సాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.3 లక్షల చెక్కును జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ బుధవారం సూర్యకళకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నగదుతో శస్త్ర చికిత్స చేయించుకుంటానని చెప్పారు.

విద్యుత్ వాహనాలతో కాలుష్య నివారణ



క్యాంపెయిన్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ టి.శివప్రసాద్, జిల్లా మేనేజర్ రాజు

మహారాణిపేట: విద్యుత్ వాహనాల వినియోగం వల్ల శబ్ద, వాతావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు రవాణా ఖర్చును తగ్గించుకోవచ్చని గ్రామీణ నీటి సరఫరా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.శివప్రసాద్ అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో 'గ్రో గ్రీన్.. గో ఎలక్ట్రిక్ క్యాంపెయిన్'ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 'గో గ్రీన్ .. గో ఎలక్ట్రిక్' పేరిట ఎలక్ట్రిక్ స్కూటర్, ఎలక్ట్రిక్ ఆటో, ఎలక్ట్రిక్ ఫోర్ వీలర్స్ వాహనాల వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తోందన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడానికి ఎలక్ట్రిక్ వాహనాలు సహాయ పడతాయన్నారు. నెడ్‌క్యాప్ జిల్లా మేనేజర్ ఎంవీకే రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈఎంఐ పద్ధతిలో సులభ వాయిదాలపై వాహనాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వివిధ సంస్థలు తమ వాహనాలతో లైవ్ డెమో నిర్వహించాయి. ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.అప్పారావు, జిల్లా అధికారి సీహెచ్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల

మహారాణిపేట: మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీగా ఉన్న 42 చౌక ధరల దుకాణాలకు శాశ్వత ప్రాతిపదికన డీలర్ల నియామకం కోసం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి(డీఎస్‌వో) సూర్యప్రకాశరావు బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు. నవంబర్ రెండో తేదీలోగా నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కోసం https://visakhapatnam.ap.gov.in/ ను సందర్శించాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను పౌర సరఫరాల శాఖాధికారి, డీఎస్‌వో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం ఆవరణ, విశాఖపట్నం అనే చిరునామాకు రిజిస్టర్ పోస్టులో పంపాలని పేర్కొన్నారు.

విశాఖకు మెట్రో ఎందుకంటే?

- భవిష్యత్ గ్రోత్ హబ్ నగరంగా శరవేగంగా అభివృద్ధి
- ప్రతి కారిడార్‌లోనూ 2061 నాటికి 2 రెట్లు పెరగనున్న జనాభా
- ఐదేళ్లలో 76.90 కిలోమీటర్ల మొదటి కారిడార్ పూర్తి
- శివారు ప్రాంతాలకు మెట్రో సౌకర్యం సీఎం వైఎస్ జగన్ ఆకాంక్ష
- సీఐఐ సదస్సులో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ జయమన్మధరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ జయమన్మధరావు



సాక్షి, విశాఖపట్నం : నీతిఆయోగ్ భవిష్యత్తు గ్రోత్ హబ్‌గా అడుగులు వేస్తున్న విశాఖ నగరానికి మెట్రో రైల్ ప్రాజెక్టు ఆవశ్యమని ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ యూ.జయమన్మధరావు స్పష్టం చేశారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఆధ్వర్యంలో బుధవారం మౌలిక సదుపాయాలు, ఆర్థిక వ్యవస్థ విజన్-2047పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ వ్యాప్తంగా నిర్మితమవుతున్న ఇన్ఫ్రా ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలపై ఎక్స్‌కాన్ -2023 స్టీరింగ్ కమిటీ కంట్రీ హెడ్ ఎస్.మంజునాథ్, సీఐఐ విశాఖ చాప్టర్ చైర్మన్ డా.పీపీ లాల్ కృష్ణ, ష్వింగ్ స్టెటర్ వైస్ ప్రెసిడెంట్ ఈఎల్ కిరణ్‌బాబు తదితరులు చర్చించారు. ఈ సందర్భంగా మెట్రో రైల్ ఎండీ యూజేఎం రావు మాట్లాడుతూ విశాఖ మెట్రోరైల్ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ కార్యచరణపై వివరాలు వెల్లడించారు.

నగరానికి మెట్రో ఎంతో అవసరం

మెట్రోరైళ్లు ఎకనమిక్ గ్రోత్ ఇంజిన్లు... భవిష్యత్తు అవసరాలకు ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపయుక్తమవుతాయి. మెట్రో రైల్ ప్రాజెక్టు విశాఖకు చాలా అవసరం. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా మహా నగరాల్లో మెట్రో రైలు వ్యవస్థ ఉండాల్సిందే. 2011 జనాభా ప్రకారం విశాఖలో 17 లక్షల జనాభా ఉండగా.. 2021 అంచనాల ప్రకారం 25 లక్షలకు పైగా జనాభా ఉంది. మెట్రో ప్రపోజల్స్ ఉన్న శివారు ప్రాంతాల్లో కలిపి 41 లక్షల వరకూ జనాభా ఉంటుంది. అందుకే తప్పనిసరిగా మెట్రో అవసరం. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు మెట్రోపై దృష్టి సారించింది.

ఒక మెట్రో ట్రైన్ .. 8 బస్సులు : మెట్రో రైలు రాకతో ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు సమయం ఆదా అవుతుంది. ఒక మెట్రో రైలు వెళ్తే 8 బస్సులు వెళ్లినట్లే. ఒకసారి వెళ్లే మెట్రోలో 450 నుంచి 800 మంది ప్రయాణించగలరు. మెట్రో స్టేషన్లలో స్టేషన్ అవసరాలతో పాటు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తుంటారు.

ఐదేళ్లలో మెట్రో పరుగులు : కారిడార్-1లో స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.40 కి.మీ మేర ఉంది. దీని పనులు తొలిగా ప్రారంభిస్తాం. ఇది పూర్తి చేసి ట్రైన్లు నడిపించి ప్రజల్లో నమ్మకం కలిగించాలని అనుకుంటున్నాం. మొత్తం 76.9 కిలోమీటర్ల మేర ఐదేళ్లలో పూర్తి చేయాలని ప్ర ణాళికలు రూపొందించుకుంటున్నాం. 2.5 కి.మీ మేర ఫ్లైఓవర్ నిర్మించాలంటే ఐదేళ్లు పడుతుంది. కానీ.. అత్యాధునిక సాంకేతికత వినియోగించి.. వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నాం. ప్రతి కారిడార్ పరిధిలోనూ 2061 నాటికి 2 నుంచి 3 రెట్లు మంది ప్రయాణికులు పెరిగే అవకాశాలున్నాయని మేం నిర్వహించిన సర్వేలో స్పష్టమైంది. గ్రోత్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో శివారు ప్రాంతాలు కూడా కోర్ సిటీకి సమానంగా అభివృద్ధి చెందాలంటే మౌలిక సదుపాయాలు అవసరం. అందుకే.. ఆయా ప్రాంతాలకు మెట్రో సౌకర్యం కూడా కల్పించాలన్నది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష. మొత్తం బడ్జెట్ రూ.14,309 కోట్లుగా అంచనా వేస్తున్నాం. ఇందులో 50 శాతం సివిల్ వర్క్స్‌కి వినియోగించనున్నాం. ఎన్నాళ్లుగానో విశాఖ ప్రజలు ఎదురు చూస్తున్న మెట్రో రైలుకు సంబంధించి పునాది రాయి త్వరలోనే పడుతుంది.

ధైర్యలక్ష్మీ నమోస్తుతే..



తులసి పూజలో సిరులతల్లి

డాబాగార్డెన్స్: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం కనకమహాలక్ష్మి అమ్మవారు ధైర్యలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి తులసితో పూజ నిర్వహించారు. ముందుగా సంకల్పం, మండపారాధన, కలశస్థాపన, సప్తశతి, మహావిద్యా, శ్రీచక్ర నవావర్ణార్చన జరిపారు. తులసి దాతలు నగరానికి చెందిన దార్ల శ్రీను, పి.కిరణ్‌కుమార్, లక్కీ, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం సంతానలక్ష్మిగా అమ్మవారు దర్శనమివ్వనున్నారని, కలువపూలతో పూజ నిర్వహిస్తామని ఈవో కె.శిరీష తెలిపారు. ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు, ఏఈవో కె.తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ధనలక్ష్మి

అక్కిరెడ్డిపాలెం: గవర జగ్గయ్యపాలెంలోని దుర్గానగర్‌లో కొలువైన దుర్గాదేవి బుధవారం ధనలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారిని రూ.45 లక్షల కరెన్సీ నోట్లతో అలంకరించారు. రూ.500, 200, 100, 50, 20, 10 నోట్లను ఇందుకోసం వినియోగించారు. ఆలయ ధర్మకర్త కాండ్రేగుల జగ్గారావు సహకారంతో ఈ అలంకరణ చేసినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. గురువారం కూడా ఇదే అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తారని వెల్లడించారు.



శ్రీలక్ష్మి

గాజువాక : బాల గణపతి దుర్గాదేవి యూత్ ఆధ్వర్యంలో చినగంట్యాడ నాయుడోరు వీధిలో కనక దుర్గ అమ్మవారిని రూ.20 లక్షలతో శ్రీ లక్ష్మీదేవిగా అలంకరించారు. రూ.100, రూ.200, రూ.500 నోట్లతోపాటు నాణేలను కూడా అమ్మవారి అలంకరణకు ఉపయోగించారు. నిర్వాహకులు అమ్మవారికి విశేష పూజలు జరిపించి ప్రసాద వితరణ చేశారు.



నేడే మహా కౌన్సిల్

57 సాధారణ అంశాలు, 11 అనుబంధ అంశాలు, మరికొన్ని టేబుల్ అజెండాలు



డాబాగార్డెన్స్: మహా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. 57 సాధారణ అంశాలు, 11 అనుబంధ అంశాలతో పాటు మరికొన్ని టేబుల్ అజెండాలు సభ్యుల ముందుకు రానున్నాయి. వీటిని చర్చించి ఆమోదించనున్నారు. పరిశ్రమల అవసరాలు తీర్చేందుకు పీపీపీ పద్ధతిలో అప్పికొండ సముద్ర తీరం సమీపంలో 25 ఎకరాల్లో రూ.600 కోట్లతో 100 ఎంఎల్‌డీ డీ-శాలిడేషన్ ప్లాంట్ ఏర్పాటు, భీమిలి డంపింగ్ యార్డ్‌లో ఆరు ఎకరాల్లో ఘన వ్యర్థాల బయోమైనింగ్ చేసేందుకు రూ.1.70 కోట్లతో పనులు, అన్ని వార్డుల్లో రూ.కోట్లతో అభివృద్ధి పనులు, నరవ వద్ద గల 33 ఎంజీడీ గోదావరి నీటి శుద్ధి కేంద్రానికి 2023-24 ఏడాదికి గానూ రూ.75.40 లక్షలతో అల్యూమినా ఫెర్రిక్ ఆలం సరఫరా, పాండురంగాపురంలో జీవీఎంసీ అధునాతన అతిథి గృహంలో రూ.1.99 కోట్లతో మొదటి, రెండో అంతస్తులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో మిగిలిన పనులు పూర్తి, గాలి నాణ్యత మెరుగుదల, ప్రతిపాదిత పనులకు పరిపాలన ఆమోదం తదితర ప్రధాన అంశాలు చర్చకు రానున్నాయి. కాగా.. కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రతిపక్షాలు షాడో మీటింగ్‌లు నిర్వహించాయి. జనసేనకు చెందిన నలుగురు కార్పొరేటర్లు గత మంగళవారమే షాడో మీటింగ్ నిర్వహించారు. టీడీపీ నేతలు ఆ పార్టీ కార్పొరేటర్లతో భేటీ అయి దిశానిర్దేశం చేశారు. మధురవాడ జోన్‌లో వ్యర్థపు నీటి కాలువల నెట్‌వర్క్ నిర్మాణాలకు సంబంధించి ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.500 కోట్లు రుణం తీసుకునే అంశాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎం ఫ్లోర్‌లీడర్ గంగారావు మేయర్‌కు వినతి పత్రం అందజేశారు.

ప్రజల ఆరోగ్యానికి సురక్ష

వైద్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్



సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున, కమిషనర్ సాయికాంత్ వర్మ

గోపాలపట్నం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ సందర్శించారు. ఇక్కడ అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చిన వారితో మాట్లాడారు. ఏ సమస్యతో వచ్చారు. వైద్యులు చక్కగా చూశారా? ఏ మందులు ఇచ్చారని అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే వారి వివరాలను సేకరిస్తున్న విధానం, రిఫరల్ కేసులు తదితర వివరాలను వైద్యులను అడిగారు. రిఫరల్ ఆస్పత్రులకు గుర్తించిన రోగుల ఇంటికి ఆరోగ్యమిత్ర, ఏఎన్ఎంలను పంపించి ఫాలోఅప్ చేస్తామని డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు తెలిపారు. కాగా.. 478 నంబర్ సచివాలయం పరిధిలోని ప్రజలకు ఇక్కడ వైద్య సేవలందించారు. ఆరుగురు వైద్యులు సేవలందించగా.. లక్ష్మీనగర్ యూపీహెచ్‌సీ వైద్యురాలు బి.పూజ పర్యవేక్షించారు. అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ఆకట్టుకుంది. చిరుధాన్యాలతో చేసిన పలు వంటకాలను ఇక్కడ ప్రదర్శించారు. జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, సీఎంహెచ్‌వో డాక్టర్ నరేష్‌కుమార్, ఏఎంహెచ్‌వో కృష్ణంరాజు, ఎస్ఎస్ వెంకట రమణ, వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, గుణిశెట్టి శ్రీనివాసరావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

6,060 మందికి వైద్య పరీక్షలు

మహారాణిపేట: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా బుధవారం 25 ప్రాంతాల్లో జరిగిన వైద్య శిబిరాల్లో 6,060 మంది వైద్య పరీక్షలు చేశారు. అర్బన్ పరిధిలో 23 ప్రాంతాల్లో 5,144 మందికి, రూరల్‌లో రెండు ప్రాంతాల్లో 916 మందికి వైద్య సేవలందించినట్లు డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు తెలిపారు. తగరపువలస పరిధిలో బోగ్గురోడ్డు, తోటవీధి, శివశంకర్ నగర్, కొమ్మాది, తోటగరువు, ఆదర్శనగర్, శ్రామిక వీధి, హరిజన వీధి, ఊటగెడ్డ, చిన్నమ్మవారి వీధి, వెంకటేశ్వర నగర్, తాటిచెట్లపాలెం, మహత్ కాలనీ, గణేష్ నగర్, మురళీనగర్, వాయుపుత్రకాలనీ, బాపూజీకాలనీ, దువ్వాడ, గొడ్డువానిపాలెం, వడ్లపూడి, బుచ్చిరాజుపాలెం, పెందుర్తి, గోపాలపట్నం, కొంత్యాం, కోరాడలో ఈ శిబిరాలు జరిగాయి.

నేడు 21 ప్రాంతాల్లో శిబిరాలు

అర్బన్ పరిధిలో 19, రూరల్ పరిధిలో రెండు ప్రాంతాల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు.



వెల్డింగ్ ఎలక్ట్రోడ్లకు బీఐఎస్ తప్పనిసరి



సమావేశానికి హాజరైన పారిశ్రామికవేత్తలు

అక్కిరెడ్డిపాలెం: వెల్డింగ్ ఎలక్ట్రోడ్స్(వెల్డింగ్ రాడ్స్)కు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) తప్పనిసరి అని ఆ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సుజాత తమ్మిడి స్పష్టం చేశారు. ఆటోనగర్‌లోని వాసీవాలో బుధవారం వెల్డింగ్ రాడ్స్ మ్యాన్యుఫ్యాక్చర్స్ ఇండస్ట్రియలిస్ట్‌కు ఈ అంశంపై అవగాహన కల్పించారు. 30 మంది వరకు పారిశ్రామికవేత్తలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి సంబంధిత తయారీ రంగంపై అవగాహనతో పాటు బీఐఎస్ సర్టిఫికేషన్‌పై వివరణ ఇచ్చారు. వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్, కార్యదర్శి పి.వి.రాంప్రసాద్, ప్రతినిధులు పర్చూరి ప్రభాకర్, నవీన్, సీనియర్ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య

- కత్తితో పీక కోసేసిన కిరాతకుడు
- అనంతరం ఆత్మహత్యాయత్నం
- ద్వారకానగర్‌లోని ఆమె పనిచేసే కార్యాలయంలోనే ఘటన

సీతమ్మధార : ఓ ప్రైవేట్ సంస్థలో టెలీకాలర్‌గా పనిచేస్తున్న మహిళను ఓ వ్యక్తి కత్తితో పొడిచి హత్య చేశాడు. అనంతరం అతను కూడా పీక కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ద్వారకానగర్‌లో జరిగిన ఈ సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. వివరాల్లోకి వెళితే.. ఆరిలోవకు చెందిన సువ్వాడ సుజిత, విజయనగరం జిల్లా చీపురుపల్లికి చెందిన సువ్వాడ శ్రీనివాస్‌ను 2010లో ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి బాబు, పాప ఉన్నారు. శ్రీనివాస్ దుబాయ్‌లో కొన్నాళ్లు ఉద్యోగం చేసి విశాఖకు వచ్చాడు. ఇక్కడకు వచ్చిన తరువాత వీరి మధ్య విభేదాలు తలెత్తడంతో సుజిత ఇద్దరు పిల్లలతో కలిసి ఆరిలోవలోని తన తల్లి ఇంటికి వచ్చేసింది. శ్రీనివాస్ చీపురుపల్లి వెళ్లిపోయాడు. ఇదిలా ఉండగా సుజితను ఆరిలోవ ప్రాంతానికి చెందిన పిన్నింటి ఉమామహేశ్వరరావు(30) గత మూడేళ్లుగా వేధిస్తూ వస్తున్నాడు. సుజిత ఇటీవలే ద్వారకానగర్ మూడో లైన్‌లో ఓ ప్రైవేట్ సంస్థలో టెలీకాలర్‌గా చేరింది. ఉమామహేశ్వరరావు బుధవారం సాయంత్రం సుజిత ఆఫీస్‌కు వెళ్లి ఆమె మొబైల్‌ను తీసుకొని వెళ్లిపోయాడు. మొబైల్ కోసం కిందకు వెళ్లిన సుజితను అప్పటికే వెంట తెచ్చిన కత్తితో ఉమామహేశ్వరరావు పొడిచాడు. కడుపులోనే కాకుండా పీక కూడా కోసేశాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం ఉమామహేశ్వరరావు కూడా తన పీక కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ద్వారకానగర్ సీఐ సిహెచ్.సింహాద్రినాయుడు, ఎస్ఐ ధర్మేంద్ర సంఘటన స్థలానికి చేరుకున్నారు. సుజిత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఉమామహేశ్వరరావు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ద్వారకానగర్ పోలీసులు కేసు నమోదు చేసి ఈ హత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఉమామహేశ్వరరావు ఓ బ్యాంక్‌లో కలెక్షన్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆరిలోవలో ఉంటున్న అతడికి భార్య, కుమారుడు ఉన్నారు.



తీవ్ర గాయాలతో ఉమామహేశ్వరరావు



రక్తపు మడుగులో సుజిత

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

- కోటేశ్వరరావు గురించి మాట్లాడేదేమి లేదు..
- వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

అగనంపూడి: పార్టీలో ఉంటూ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. 88వ వార్డు వెదుళ్లనరవలోని కంచి శక్తి పీఠాన్ని సందర్శించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు గతంలో తమ పార్టీకి మద్దతు ఇవ్వడం వల్ల తగిన గుర్తింపు ఇవ్వడం జరిగిందని.. అంతే తప్పా అటువంటి వారి గురించి మాట్లాడడానికి ఏమీ లేదన్నారు. పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్టు తెలిస్తే చర్యలు తప్పవన్నారు. విశాఖ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నానని ఆయన తెలిపారు. నిత్యం విశాఖ రాజధాని కావాలని కోరుకుంటున్నామన్నారు. దసరా తరువాత ఎప్పుడైనా విశాఖ నుంచి పాలన ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో కంచిపీఠం అధిపతి జగదీష్ శర్మ, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, 86వ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వై.వి.సుబ్బారెడ్డి

ఇండియన్ బ్యాంక్ (ఇండియన్ బ్యాంక్)

సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.ఎమ్ఐజి-23, సీతమ్మధార, ఎస్ఆ లే అవుట్, విశాఖపట్నం - 530013. ఫోన్. 0891-2723300

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.22-11-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.15-10-2023 నాటికి రూ.61,81,169/- (అక్షరాల అరవై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల నూట అరవై తొమ్మిది రూపాయలు మాత్రము)+ తేది.16.10.2023 నుండి తదుపరి ఆమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. మెస్సర్స్ SBOPES ఇంటర్నేషనల్ ప్రై.లి., ఋణగ్రహీత నివాస చిరునామా: 1. శ్రీ చిటికెల శ్యామ్ శంకర్ కళ్యాణ్ (మేనేజింగ్ డైరెక్టర్), తండ్రి : భాస్కర నాయుడు, డి.నెం.1-302/1, గొల్లవీధి, గోలుగండ, విశాఖపట్నం. ఋణగ్రహీత నివాస చిరునామా : 2. ఎమ్. భక్తి ప్రియ (డైరెక్టర్), భర్త : చిటికెల శ్యామ్ శంకర్, డి.నెం.1-302/1, గొల్లవీధి, గోలుగండ, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

ఆస్తి యొక్క పూర్తి వివరణ :	రిజర్వు ధర	ధరావత్తు	ఈ - వేలము తేది మరియు సమయం	ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్
మాదిరెడ్డి భక్తి ప్రియ గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం మరియు ఆనందపురం ఎస్ఆర్ఓ, తాళ్ళవలస గ్రామం, తాళ్ళవలస గ్రామం మరియు పంచాయితీ, ఎస్.నెం.219/పి, వుడా ఎల్.ఆర్.ఎస్.నెం.31551/12/ఎల్7, తేది.22.01.2018 మరియు 31552/12/ఎల్7, తేది.22.01.2018, వుడా బి.ఎల్.పి. నెం.4/2007 లోని ప్లాట్ నెం.54 మరియు ప్లాట్ నెం.54 పార్ట్ లో గల 394.9 చ॥గజలు లేదా 330.176 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.54 లోని మిగిలిన భాగం, దక్షిణం: ఇతరుల ఖాళీ స్థలం, పడమర: ప్లాట్ నెం.55, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు రోడ్డు.	రూ. 46,21,000/- (అక్షరాల నలభై ఆరు లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు మాత్రమే)	రూ. 4,62,000/- (అక్షరాల నాలుగు లక్షల అరవై రెండు వేల రూపాయలు మాత్రమే)	22-11-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు)	లేదు
ఆస్తి ఐడి నెం.: IDIB329257045201				

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.21.11.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 17-10-2023

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

సెలవుల్లో కాలేజీలు తెరిస్తే గుర్తింపు రద్దు

విశాఖ విద్య: దసరా సెలవుల్లో జూనియర్ కాలేజీలు తెరిస్తే గుర్తింపు రద్దుకు ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తామని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు జి. సీతారాం, ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రాయల సత్యనారాయణ హెచ్చరించారు. ఆర్ఐవో కార్యాలయం నుంచి అధికారులు, కాలేజీల ప్రిన్సిపాళ్లతో బుధవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నుంచి ఈ నెల 25 వరకు జూనియర్ కాలేజీలకు దసరా సెలవులు ప్రకటించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే కాలేజీల గుర్తింపు రద్దు చేయడంతో పాటు, యాజమాన్యానికి రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని ఆర్ఐవో స్పష్టం చేశారు. సమస్యలుంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు 9392911802, 0891- 2552854కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

ఉత్తమ ఇంద్రజాలికుడిగా బి.ఎస్.రెడ్డి

సీతమ్మధార: నగరానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాతి ఇంద్రజాలికుడు బీఎస్ రెడ్డికి విశిష్ట గౌరవం దక్కింది. ఈ నెల 14న రెడ్డి దుబాయ్‌లో ఇంద్రజాల ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఇంద్రజాలికుల సంఘం, కువైట్ శాఖ ఆయన్ని ఘనంగా సత్కరించి, ఉత్తమ ఇంద్రజాలికుడి అవార్డును బహూకరించింది. సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ గంగంపూ చేతుల మీదుగా ఆయన జ్ఞాపిక, ప్రశంసాపత్రం స్వీకరించారు. చిన్న వయసులోనే ఎన్నో దేశాల్లో రెడ్డి ప్రదర్శనలు ఇవ్వడం ప్రశంసనీయమని గంగంపూ కొనియాడారు.



బి.ఎస్.రెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న గంగంపూ

ఉత్తరాంధ్రకు జగన్ ఒక వరం

- సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

సింహాచలం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామిని బుధవారం ఆయన దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనం, ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదం, జ్ఞాపికను ఏఈవో భ్రమరాంబ ఆయనకు అందించారు. ఈ సందర్భంగా కొమ్మినేని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అనంతపురం నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు పర్యటిస్తున్నానని, అన్ని చోట్ల అభివృద్ధి ఊపందుకుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒకవైపు సంక్షేమం అందిస్తూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి చాలా తేడా ఉందన్నారు. ఐటీ కంపెనీలు అన్నీ తానే తీసుకొచ్చానని చెప్పుకునే చంద్రబాబు.. విశాఖకు ఇన్ఫోసిస్‌ను ఎందుకు తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. తెలంగాణలో వంద కోట్లు పెట్టుబడుల వార్తని ఈనాడు మొదటి పేజీలో ప్రచురిస్తోందని.. ఆంధ్రప్రదేశ్‌లో వెయ్యి కోట్ల పెట్టుబడులు వచ్చినా రాయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేని ఈనాడు పత్రిక ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై విషం చిమ్ముతోందన్నారు. ప్రభుత్వంలో లోటుపాట్లు ఉంటే మీడియా చూపించడం తప్పుకాదని, అది మీడియా బాధ్యత అని అన్నారు. కానీ ప్రభుత్వంపై పదే పదే విషం జల్లే విధంగా పచ్చ మీడియా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.



కొమ్మినేని శ్రీనివాసరావుకు అప్పన్న జ్ఞాపిక అందజేస్తున్న ఏఈవో భ్రమరాంబ

Vehicle for Sale

Vehicle No.	Make	Model
AP26TG-1189	TATA SFC 407	2017
AP31TH-6348	EICHER 11.10	2010

Cont. 9989500951
SHRIRAM FINANCE LTD

PUBLIC NOTICE

Our client M/s Delta Infra & Housing Managing Partner B. Ramakrishna Office located at D. No: 58-1-433/1, 1st Floor, Santhi Nagar, NAD Junction, VISAKHAPATNAM. Our client doing Real estate business. Many marketing agents joined with our client on commission basis. One of such marketing agency named NNR Constructions and Developers joined on same basis for our layout at Gullepalli village, Sabbavaram mandal. The NNR Constructions and Developers has made some customer site visits to our layout and collected money from customers and issued receipts in the name of NNR CONSTRUCTIONS AND DEVELOPERS. The amount collected by NNR Constructions and Developers has not handed over the amount collected from customers to our client. Those receipts in the name of NNR CONSTRUCTIONS AND DEVELOPERS were invalid and our client is nowhere responsible with those receipts unless the customers got receipts in the name of Delta Infra & Housing and who was transferred money directly to our client account.

RONGALI SRINIVASA RAO
Advocate, Ramnagar, Visakhapatnam.
Ph. No : 7207818183

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ 3BHK, 1475 Sft రీసేల్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఎండాడ డెవలప్‌మెంట్ ఏరియా విశాఖపట్నం కావలసిన వారు సంప్రదించండి. 8977631919. [C-1187939]

LAND REQUIRED
■ లే అవుట్స్ మరియు అపార్ట్‌మెంట్స్ కట్టడానికి ల్యాండ్ JD / కొనడానికి కావలెను. నో ఏజెంట్స్ ప్లీజ్. సంప్ర : 96636 14614 [V-797374]

PLOT FOR SALE
■ ఆనందపురం పద్మనాభం 60ft రోడ్డులో VUDA అప్రూవ్డ్ Plots కొనుగోలుపై రిజిస్ట్రేషన్ చార్జీలు 50% ఉచితం. సంప్ర : 95530 21026, 77029 99763 [V-2877]
■ విజయనగరం - రాయపూర్ బైపాస్ రోడ్డుకు అతిదగ్గర్లో VUDA అప్రూవ్డ్ Plots కొనుగోలుపై రిజిస్ట్రేషన్ చార్జీలు 50% ఉచితం. సంప్ర : 96661 70208, 77029 99763 [V-2878]
■ దువ్వాడ రైల్వే స్టేషన్‌కి అతి దగ్గరలో జగ్గరాజు పేట, గొల్లలపాలెం, పైడివాడ మొ॥న చోట్ల లేండ్ కన్వర్షన్, CC రోడ్స్, కాంపౌండ్ వాల్స్‌తో 130, 150, 200 చ॥గ॥లు ఇండ్ల స్థలములు కలవు. ఫోన్: 99088 69287, 99489 93224 [V-11150]
■ Discount Sale 35% & EMI Avl. VMRDA Gated Community Plots Rs.6,499/- Per Sq.Yd. Very Near to Vizag RTC Complex. Elite Homes Director. Ph : 79958 81655 [V-851]
■ కొత్తవలస హైస్కూలు దగ్గరలో 30 అ॥ తారురోడ్డు, కాలువలు, కరెంట్ పోల్స్ మొక్కలతో జనవాసాల మధ్య లే అవుట్‌లో ప్రభుత్వ రేట్లకే ఇండ్ల స్థలాలు కలవు. సంప్ర : 85001 90854 [V-1763]
■ కేవలం 15 లక్షలకే ఇంటిస్థలం దసరా ఆఫర్‌తో హైదరాబాద్‌లో HMDA వెంచర్‌లో అన్ని డెవలప్‌మెంట్స్‌తో లోన్ సౌకర్యం కలదు. Ph: 9052254789 [HA-793511]

SITE FOR SALE
■ 309 Sq.Yds Site VUDA Approved at Kommadhi For Sale. Please Contact : 92480 23007, 83744 60334 [V-2872]

Services

BUSINESS
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710 [HA-41395]

పాస్‌పోర్టు పోయినది
నేను కోరాడ కనక S/o లేటు రామునాయుడు, రేగానిగూడెం విలేజ్, కుసులవాడ (పోస్టు) ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా - 531219 (A.P). నా యొక్క పాస్‌పోర్టు నెం. P0046674 సాయంత్రం వేళ ఆనందపురం పూలమార్కెట్‌లో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు. 77949 91980

BUSINESS OFFER
■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 7015828102 [HA-788339]
■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. Ph: 9092692403 [IA-195]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

SEPTIC TANK CLEAN
■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2210]

Wanted
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221778]
■ DTP ఆపరేటర్ (Male), (అను తెలుగు) Telugu & English టైపింగ్ వచ్చిన వారు కావలెను. ఏరియా : గోపాలపట్నం. ఫోన్ : 93931 12628 [V- 797435]
■ సుజాతనగర్ Club 10 Chicken రెస్టారెంట్‌లో వర్క్ చేయుటకు న్యూడిల్స్, పుల్కా, మంచూరియా చేయుటకు చెఫ్ కావలెను. సంప్ర : 63005 48438 [V- 797432]
■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ: 16k. Ph: 9640648899/ 9640528899 [HA-711]

CHANGE OF NAME
I, VINOD KUMAR VISWANATH, S/o Late KONATH MADHAVAN VISWANATHAN NAIR, Age: 52 Years, Qualification: Bachelor of Engineering, Occupation: Manager of Private Company, No. H.I.G-56, Sujathanagar, Pendurthi Mandal, Visakhapatnam Dist, Andhra Pradesh, shall henceforth be known as VINOD NAIR S/o Late KONATH MADHAVAN VISWANATHAN NAIR.

పేరు మార్పు
నేను పమిడిపాటి శుభలక్ష్మి (పాత పేరు), W/o. పమిడిపాటి వీరభద్రరావు, R/o. బంగ్లా నెం.17, వాల్తేరు పార్కు, HPCL హౌసింగ్ కాలని, సిరిపురం, విశాఖపట్నం-530 003. నా పేరును మార్చు పమిడిపాటి శుభలక్ష్మి (పాత పేరు) నుండి పమిడిపాటి శుభలక్ష్మి (కొత్త పేరు) ఇక నుండి అన్ని వ్యవహారాలకు నా పేరు పమిడిపాటి శుభలక్ష్మి (కొత్త పేరు) గా వ్యవహరించగలరు.

■ రామకృష్ణ గ్రూపు (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను. భోజనం+వసతి+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52828, 92814 52833 [B-1068147]
■ Wanted Female Telecallers and Male Marketing Vice Principals, Marketing Executives and Batch incharges. Salary negotiable. Age Limit 20 to 50 years Qualification Any Degree. Working Location Master Minds College. Vizag. Contact: 80085 56073, 80085 57071 [G-4738]
■ JAVA, DOTNET, PYTHON, HTML నందు సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్ చేయగల వారు M/F & ఆఫీస్ వర్క్‌చేయుటకు వెంటనే కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర॥ ✆ 80083 23898. [O-191645]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

ఇన్‌స్టాలో యువతిని వేధించిన వ్యక్తి అరెస్ట్

దొండపర్తి: ఇన్‌స్టాగ్రామ్‌లో యువతిని వేధించిన వ్యక్తిని సైబర్ క్రైం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన యువతికి పరిచయం లేని ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. దానిని ఆమె అంగీకరించింది. ఈ క్రమంలో అతడు మంచి మాటలతో ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ప్రేమ పేరుతో యువతికి సంబంధించిన వ్యక్తిగత ఫొటోలు సేకరించాడు. తరువాత నుంచి నగదు, బంగారం తీసుకురావాలని వేధింపులకు పాల్పడడం ప్రారంభించాడు. ఫొటోలను మార్ఫింగ్ చేసి యువతికి పంపించాడు. అంతేకాకుండా వాటిని కుటుంబ సభ్యులకు కూడా పంపిస్తానంటూ యువతిని బెదిరింపులకు గురిచేశాడు. దీంతో ఆమె సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన సైబర్ క్రైం సీఐ భవానీప్రసాద్ సాంకేతికత సహాయంతో ఆ ఫొటోలు పంపించింది పార్వతీపురం జిల్లా బిత్రపాడు గ్రామానికి చెందిన మిర్యాల నవీన్‌గా గుర్తించారు. నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ ఆదేశాల మేరకు డీసీపీ-1 కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఒక పోలీస్ బృందాన్ని ఆ గ్రామానికి పంపించి నవీన్‌ను అరెస్టు చేశారు. బుధవారం కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు. నవీన్ ఇప్పటికే నాలుగు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.



మిర్యాల నవీన్

కయాక్, కనోయింగ్ శిక్షణ ప్రారంభం

విశాఖస్పోర్ట్స్: 37వ జాతీయ గేమ్స్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ కయాక్, కనోయింగ్ జట్లకు శిక్షణా శిబిరం బుధవారం గంభీరగెడ్డలో ప్రారంభమైంది. ఏపీ క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరం నవంబర్ 1వ తేదీ వరకు జరగనుంది. పద్దెనిమిది మంది అథ్లెట్లు ఈ శిబిరంలో పాల్గొంటున్నారు. విజయవాడ, విశాఖ, విజయనగరం, పశ్చిమగోదావరికి చెందిన వీరంతా కయాక్, కనోయింగ్‌ల్లో రాష్ట్రం తరపున శిక్షణ అనంతరం పోటీపడనున్నారు. బుధవారం విశాఖ జిల్లా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ జూన్‌గాలియట్, కయాక్ కనోయింగ్ సంఘం అధ్యక్షుడు బాలరామ్ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. గోవాలో నవంబర్ 4 నుంచి ఏడో తేదీ వరకు చపోరా నదిలో కనోయింగ్, కయాకింగ్ పోటీలు జరగనున్నాయి.



శిక్షణలో భాగంగా ప్రాక్టీస్ చేస్తున్న కయాక్స్

ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా రేపు

కంచరపాలెం: జిల్లా ఉపాధి కార్యాలయంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో ఈ నెల 20న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు సీహెచ్ సుబ్బిరెడ్డి(క్లరికల్), కె.శాంతి(టెక్నికల్) తెలిపారు. వెల్‌కేర్ ఫార్మా, సిద్ధి వినాయక ఇంజినీరింగ్ వర్క్స్, దసపల్లా హోటల్, బీసీఎస్ డిజిటల్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, పోలినేని అసోసియేట్స్, అపోలో ఫార్మసీ తదితర కంపెనీల్లో 411 ఉద్యోగుల భర్తీకి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేశారు. సీఎన్‌సీ ఆపరేటర్స్, సిస్టం అడ్మినిస్ట్రేటర్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, టెక్నీషియన్, సౌత్ ఇండియన్ సీడీపీ, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్, ఏసీ టెక్నీషియన్, సెక్యూరిటీ గార్డ్స్, ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ కెమిస్ట్, ట్రైనీ కెమిస్ట్, జూనియర్ ఆఫీసర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఫార్మాసిస్ట్ తదితర ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు. ఆయా ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత సాధించిన 18–35 ఏళ్ల వయసు ఉన్న పురుష, మహిళా అభ్యర్థులు అర్హులు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.

సౌత్‌జోన్ కల్చరల్ సెంటర్ సభ్యుడిగా అయినాడ

తగరపువలస: సౌత్‌జోన్ సెంట్రల్ కల్చరల్ సభ్యుడిగా చిట్టివలసకు చెందిన అయినాడ దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు తమిళనాడు రాష్ట్రం తంజావూరులోని సెంటర్ డైరెక్టర్ కె.కె.గోపాలకృష్ణన్ బుధవారం దుర్గాప్రసాద్‌కు నియామకపత్రం పంపించారు. సెంటర్ సభ్యులను బోర్డు ఆఫ్ గవర్నర్స్‌గా పిలుస్తారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మన రాష్ట్రం నుంచి దుర్గాప్రసాద్‌ను నామినేట్ చేశారు. తమిళనాడు గవర్నర్ ఎక్స్ అఫిషియో ఛైర్మన్‌గా ఉన్న ఈ సెంటర్ సమావేశాలకు దుర్గాప్రసాద్ హాజరుకానున్నారు. ప్రస్తుతం దుర్గాప్రసాద్ సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జానపద కళలను ఈ సెంటర్ ద్వారా వివిధ రాష్ట్రాలకు పరిచయం చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు.



అయినాడ దుర్గాప్రసాద్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
డి.నం. 5-9-76, 2వ & 3వ అంతస్తులు, ప్రభాత్ టవర్స్, SBI అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001. ఇ-మెయిల్: team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ కె.వి. మల్లిక్ — SAMB/SEC/KVM:
ఇ-మెయిల్ ID: team1samb.sec@sbi.co.in, మొబైల్: 7997211609

చర మరియు స్థిరాస్తుల కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) మరియు రూల్ 8(6) తో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ & 3వ అంతస్తులు, ప్రభాత్ టవర్స్, SBI అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001 సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవని అవి ఋణగ్రహీత: మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించువారు మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది వారి నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 30.09.2023 నాటికి రూ.69,11,49,264.18 (అరవై తొమ్మిది కోట్ల పదకొండు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల అరవై నాలుగు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే) + 01.10.2023 నుంచి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై వడ్డీ + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు (డిమాండ్‌నోటీసు జారీ చేసిన తర్వాత ఋణగ్రహీత/గ్యారంటార్లు/ వేలం బిడ్డర్లు, కంపెనీచే చెల్లించబడిన మరియు ఆస్తుల వేలం అమ్మకం ద్వారా రాబట్టుకోబడిన ఏదేని మొత్తం ఇదివరకే లెక్కలోకి తీసుకోబడినవి) మరియు వ్యయాలతో పాటు తనఖాపెట్టబడిన సెక్యూరిటీలకు సంబంధించి మొత్తం బకాయిలు/ ఋణ బకాయిలు/ చెల్లించవలసిన మొత్తాలను రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై 08.11.2023న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) ఇందుమూలంగా నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన ప్రతి ఆస్తి కోసం రిజర్వు ధర, తేదీ మరియు సమయం:

చరాస్తులు: ఆస్తి నం.1: ప.గో. జిల్లా, కొవ్వూరు మండలం, ఐ.పంగిడి పంచాయతీ, దాచెర్ల సర్వే నం.152, 177 ఫ్యాక్టరీ భూమి (ఎ.29.80 సెంట్లు) వద్ద మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ప్లాంట్ మరియు మెషినరీ. ప్లాంట్ మరియు మెషినరీ సంక్షిప్తంగా దిగువ వివరించిన విధంగా ఉన్నాయి: 1. గ్లేజ్ పోర్సిలైన్ టైల్స్ మరియు సింగిల్ ఫైర్డ్ గ్లేజ్ డెకరేటెడ్ వాల్‌టైల్స్ రోజుకు/ 8500 చ.మీ.ల ఉత్పత్తి కోసం ఫాస్ట్ సింగిల్ ఫైరింగ్ ప్లాంట్, 2. ఎలక్ట్రానిక్ వేయింగ్ 36m# కెపాసిటీతో బ్యాచ్ హోపర్, 3. రబ్బర్ లైనింగ్ పార్టిషిప్‌మెంట్ 5 నంబర్లు, 5 MT బాల్‌మిల్ 2 నంబర్లతో బాల్‌మిల్, 4. 10T చెయిన్ కోల్ స్టో, స్ప్రే డ్రైయర్, బెల్ట్ కన్వెయర్స్ సిస్టమ్, 5. 40TPH సిరామిక్ పవర్ హ్యాండ్లింగ్ సిస్టమ్. 6. బ్యాగ్ ఫిల్టర్ మరియు ఫ్యాబ్రికేటెడ్ న్యూమాటిక్ స్లైడ్‌గేట్ మరియు వెట్‌స్క్రబ్బర్, 7. కూలింగ్ టవర్, హీట్ ఎక్స్ఛేంజర్ సిలోస్ 8 నంబర్లు, గ్లేజ్ స్టోరేజ్ ట్యాంక్స్ 8 నంబర్లు, వాటర్ లైన్స్ వాల్వులతో సహా, 8. మౌల్డ్ సెట్స్, ఉపయోగించని ఇంక్‌జెట్ ప్రింటర్, 9. డ్రై స్కేరింగ్ మరియు చాంఫరింగ్ లైన్, 10. స్కేరింగ్ మరియు చాంఫరింగ్ లైన్ మరియు గ్లేజ్ పాలిషింగ్ లైన్, 11. గ్లేజ్ నానో మరియు వ్యాక్సింగ్ పాలిషింగ్ లైన్ మెషిన్, 12. రబ్బర్‌లైనింగ్ 1 నంబరుతో బాల్‌మిల్ 40T, 13. క్వార్ట్జ్ టైల్స్ ప్లాంట్, 14. ల్యాబ్ ఎక్విప్‌మెంట్, 15. ఎస్సీ ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జి, 16. ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషిన్, 17. స్ప్లిట్ ఎయిర్ కండీషనర్స్, 18. ఎయిర్ కంప్రెషర్ 1010 KVA DG సెట్, 19. 50 KVA DG సెట్, 20. ఓల్ట్ యాంప్ ట్రాన్స్‌ఫార్మర్స్ 3000 KVA, 21. 33 KV ఎలక్ట్రికల్ లైన్ చార్జర్స్, 22. ఇతర మిసిలేనియస్ మెషినరీ మొదలైనవి, 23. వెహికల్స్ ఫోర్క్ లిఫ్ట్-1, ట్రాక్టర్స్-2, ఫ్రంట్ ఎండ్ లోడర్-1, జీప్ బొలెరో, మినీ బస్-టూరిస్టర్,

వేలం తేది, సమయం: 08.11.2023న ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.లు, రిజర్వు ధర: రూ.13,13,00,000/- బయానా: రూ.1,31,30,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.2,00,000/-

స్థిరాస్తులు: ఆస్తి నం.2: పశ్చిమ గోదావరి జిల్లా (ఆం.ప్ర.) కొవ్వూరు మండలం, పంగిడి పంచాయతీ, దాచెర్ల గ్రామంలోని R.S.Nos. 177 & 152 (పాత R.S.Nos 4A & 4B) లలో భవనములు మరియు వాటిపై ఇతర నిర్మాణాలతో సహా ఎ.29.80 సెంట్ల (12.059 హెక్టార్లు) విస్తీర్ణంతో మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున గల ఫ్యాక్టరీ భూమి మరియు భవనం యావత్తు మరియు సరిహద్దులు: తూర్పు: పుంత, దక్షిణం: R.S.Nos. 146 & 178 లలో కంచుమర్తి ప్రజలకు చెందిన భూమి. పశ్చిమం: R.S.Nos. 148, 150 & 151 లలో కంచుమర్తి ప్రజలకు చెందిన భూమి. ఉత్తరం: R.S.Nos 169 లో కోనేరు మరియు ఇతరుల భూమికి వెళ్ళేదారి (డాక్యుమెంట్ నం. 2678/2010 తేది: 09-07-2010 మరియు SRO కొవ్వూరు వద్ద నమోదు కాబడినది).

వేలం తేది, సమయం: 08.11.2023న ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.లు, రిజర్వు ధర: రూ.20,00,00,000/- బయానా: రూ.2,00,00,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.2,00,000/-

గమనిక: ఆస్తి నం.2 యొక్క అమ్మకం నిర్ధారణ ఆస్తి నం.1 అమ్మకం నిర్ధారణకు లోబడి ఉంటుంది.

ఆస్తి నం.3: తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు రాజమండ్రి క్రింద లలితానగర్, హరిపురం వద్ద గల వార్డు నం.10, R.S.No. 34 లోని డోర్ నం.23-16-44 తో ప్లాట్ నం.140-B, TP No.24/72 కలిగిన రెండు భాగాలు కలిగిన (పార్ట్-ఎ 250 చ.గ. లేదా 209.02 చ.మీ. మరియు పార్ట్-బి 350 చ.గ. లేదా 292.63 చ.మీ.) 600 చ.గ.ల విస్తీర్ణంతో శ్రీ అమిత్ చతుర్వేది తండ్రి స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేదికి చెందిన నివాస ఆస్తి ((గ్రౌండ్ ఫ్లోర్ + ఒకటవ అంతస్తు) యావత్తు మరియు సరిహద్దులు: పార్ట్-ఎ: 250 చ.గ. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.140-ఎ కు చెందిన సైట్ (56'.3"). దక్షిణం: కొనుగోలుదారుకు చెందిన సైట్ (40'.0"). పశ్చిమం: ప్లాట్ నం.141 కు చెందిన సైట్ (40'.0"). ఉత్తరం: కో-ఆపరేటివ్ మార్కెటింగ్ యార్డ్ (56'.3"). పార్ట్-బి: 350 చ.గ. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.140-ఎ కు చెందిన సైట్ (78'.9"). దక్షిణం: రోడ్ (40'.0"). పశ్చిమం: ప్లాట్ నం.141 కు చెందిన సైట్ (78'.9"). ఉత్తరం: విక్రయదారుకు చెందిన ఈ ప్లాట్‌లో మిగతా సైట్ (పార్ట్-1) (40').
(డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసర్, రాజమండ్రి వద్ద నమోదైన స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేది, రిజిస్టర్డ్ విల్ డీడ్ నం.179/2008 తేది: 04-06-2008 ప్రకారం డాక్యుమెంట్ నం.2235/1991 తేది: 08-04-1991 మరియు 7092/90 తేది: 05-10-1990.)

వేలం తేది, సమయం: 08.11.2023న ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.లు, రిజర్వు ధర: రూ.2,65,00,000/- బయానా: రూ.26,50,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

ఆస్తి నం.4: ఎ) తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లలితానగర్, హరిపురం వద్ద గల డోర్ నం.23-16-1/1 తో R.S.No. 34, T.P.No. 20/53 లో ప్లాట్ నం.129 మరియు 130 కలిగిన 240 చ.గ. లేదా 200.66 చ.మీ. విస్తీర్ణంతో శ్రీ అమిత్ చతుర్వేది తండ్రి స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేదికి చెందిన నివాస ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: తూర్పు: C.T.R.I. కు చెందిన ఆస్తి (27'.0"), దక్షిణం: విక్రయదారుని తల్లి ఆస్తి (80'.0"), పశ్చిమం: రోడ్ (27'.0"), ఉత్తరం: విక్రయదారుని మిగిలిన ఆస్తి (80'.0"). (డాక్యుమెంట్ నం.2442/2011 తేది: 28-04-2011 మరియు D.R.O. రాజమండ్రి వద్ద నమోదు కాబడినది).
బి) తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లలితానగర్, హరిపురం వద్ద గల డోర్ నం.23-16-1/1, R.S.No. 34 లో ప్లాట్ నం.129 మరియు 130 కలిగిన 353.33 చ.గ. లేదా 295.41 చ.మీ. విస్తీర్ణంతో శ్రీమతి రుచిత చతుర్వేది భర్త శ్రీ అమిత్ చతుర్వేదికి చెందిన నివాస ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: తూర్పు: C.T.R.I. కు చెందిన ఆస్తి (39'.6"), దక్షిణం: శ్రీ అమిత్ చతుర్వేదికి చెందిన ఆస్తి (80'.0"), పశ్చిమం: రోడ్ (40'.0"), ఉత్తరం: రోడ్ (80'.0"). (డాక్యుమెంట్ నం. 2496/2012 తేది: 23-04-2012 మరియు D.R.O. రాజమండ్రి వద్ద నమోదు కాబడినది)

వేలం తేది, సమయం: 08.11.2023న ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.లు, రిజర్వు ధర: రూ.2,63,00,000/- బయానా: రూ.26,30,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

బయానా చెల్లింపు: కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) లో తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ కనీసం మూడు పని దినములు పడుతుంది కనుక వేలం తేదీకి తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. కాగోరు బిడ్డరు, తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.

తనిఖీ, అమ్మకం యొక్క ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి శ్రీ కె.వి. మల్లిక్, మొబైల్: 7997211609 ను సంప్రదించవలెను. బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ మెసర్స్ రఘు అసోసియేట్స్, హైదరాబాద్, 9440836500, 8885552284 వారిని కూడా సంప్రదించవచ్చును.
గమనిక: ఇ-వేలం తేదీలోగా బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు ఋణం యొక్క ఋణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 10.10.2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా